జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ గురువారం 20 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 199 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

# నిలిచిపోయిన ఎత్తిపోతల నిర్మాణం

### గత ప్రభుత్వ హయాంలో రూ.476 కోట్లతో పనులకు శ్రీకారం
### పథకం నిర్మాణానికి 300 ఎకరాలు అవసరం
### ఇప్పటివరకు కేవలం 32 ఎకరాలు మాత్రమే సేకరణ
### భూములు ఇచ్చేందుకు రైతుల అనాసక్తి.. రెట్టింపు పరిహారం ఇవ్వాలని వినతి



నిజాంసాగర్

నాగమడుగు ఎత్తిపోతల పథకంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువనున్న మంజీరా నదిలోని నీటిని వృథాగా వెళ్లకుండా సద్వినియోగం చేసుకుంటూ నాన్ కమాండ్ ఏరియాకు సాగు నీరు అందించాలన్న ఉద్దేశంతో 2021లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాగమడుగు ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. భారీ వర్షాలు కురిసిన సమయంలో నిజాంసాగర్ నీటిని మంజీరాలోకి విడుదల చేస్తారు. అలాగే నల్లవాగు మత్తడి చిన్నపాటి వర్షానికే పొంగిపొర్లుతూ మంజీరాలోకి ప్రవహిస్తుంటాయి. దీంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కాళేశ్వరం నీటిని నిజాంసాగర్‌లోకి మళ్లింపు చేపట్టారు. అవసరమైతే కాళేశ్వరం నీటిని నిజాంసాగర్‌కు విడుదల చేసి, ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా మంజీరాలోకి పంపించి, నాగమడుగు మత్తడికి సాగు నీరు అందించడమే లక్ష్యంగా నిర్మాణ పనులు చేపట్టారు. మొత్తం రూ.476 కోట్లతో చేపట్టిన ఈ పథకం ద్వారా నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, బిచ్కుంద, మండలాల్లోని 40వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజాంసాగర్ మండలంలోని ఒడ్డెపల్లి, జక్కాపూర్, మల్లూర్, కొమలంచ, గ్రామాల శివారులో ఉన్న మంజీరా నదిలో ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభమయ్యాయి. నదిలో అడ్డుగోడ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటి వరకు 15 శాతం పనులు పూర్తవగా, రూ.60 కోట్ల వరకు బిల్లులు చెల్లించారు. నాన్‌కమాండ్ ఏరియాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా మంజీరా నదిపై నిర్మిస్తున్న నాగమడుగు ఎత్తిపోతల పథకంపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. కరకట్టలు, పంపుహౌస్‌ల నిర్మాణం, పైపుల తవ్వకం పనులపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రైతులు తమ భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు. మంజీరా నదిలో అడ్డుగోడతోపాటు నదికి రెండు వైపులా కర కట్ట, పంపుహౌస్‌ల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటుపై ఎత్తిపోతల పథకం సమీపంలోని భూముల రైతులు ఆందోళన చెందుతున్నారు. నదిలో రెండువైపులా కరకట్టలను 6 నుంచి 9 మీటర్ల ఎత్తులో నిర్మించనుండడంతో సాగు భూములు ముంపునకు గురవుతాయని చెబుతున్నారు. ఎత్తిపోతల పథకం నిర్మాణంలో 300 ఎకరాల భూములు మంపునకు గురవుతుండగా, ప్రభుత్వం ఎకరాకు రూ.17 లక్షల చొప్పున పరిహారం అందజేస్తున్నది. అయితే ఎకరాకు రెట్టింపు పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. దీంతో భూ సేకరణ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీనికి తోడు ఏడాది నుంచి పనులు కూడా నిలిచిపోయాయి. మత్తడి నిర్మాణానికి సుమారు 300 ఎకరాలు అవసరం కాగా, ఇప్పటి వరకు కేవలం 32 ఎకరాలు మాత్రమే సేకరించారు. భూ సేకరణ కోసం నిధులు కూడా రావడం లేదని తెలిసింది.

**నిర్మాణం పూర్తయితే 40వేల ఎకరాలకు సాగునీరు**

నాగమడుగు మత్తడి నిర్మాణ పనులు పూర్తయితే నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్గల్, బిచ్కుంద మండలాల్లో 40,760 ఎకరాలకు సాగునీరు అందనున్నది. ఇందుకోసం రెండు స్టేజ్‌ల్లో పంపింగ్ హౌస్‌ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో వొడ్డెపల్లి వద్ద ఫస్ట్ స్టేజ్, పిట్లంలోని పెద్ద చెరువు రెండో స్టేజ్. ఈ రెండు స్టేజ్‌ల ద్వారా ఆయా మండలాల్లోని ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే పథకం లక్ష్యం. మొదటి స్టేజ్ 9.5 కిలో మీటర్లు, రెండో స్టేజ్‌లో 4. 5 కిలో మీటర్లు పనులు చేపట్టాల్సి ఉన్నది.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్నికల విభాగ అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై గిరి. తో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లోని వ్యత్యాసాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న - మిగతా2లో

# ఖరీఫ్ ధాన్యం సేకరణకు ముందే సమగ్ర నిల్వ ప్రణాళిక సిద్ధం చేయాలి

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

రాబోయే ఖరీఫ్ 2025-26 సీజన్‌లో సేకరించనున్న వరి ధాన్యానికి అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వ ఏర్పాట్లపై బుధవారం కామారెడ్డి సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ టీజీఎస్‌సీఎస్‌సీఎల్, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా సహకార అధికారి, తెలంగాణ రాష్ట్ర గోదాముల సంస్థ ప్రాంతీయ మేనేజర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, చక్కెర కర్మాగారాల ప్రతినిధులు, మార్క్‌ఫెడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత మూడు సీజన్లకు సంబంధించి మిల్లర్ల నుంచి రావాల్సిన కస్టమ్ మిల్డ్ రైస్ బకాయిలతో పాటు ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న ధాన్యం - మిగతా2లో



# భీమ్‌గల్ అభివృద్ధిపై కాంగ్రెస్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం!

- వంద పడకల దవాఖాన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బస్ డిపోను గాలికొదిలేసిన పాలకులు
- హామీని మరిచిపోయిన పీసీసీ చీఫ్..
- ఎన్ని రకాలుగా పోరాడినా ప్రభుత్వంలో చలనం కరువు
- భీమ్‌గల్ అభివృద్ధి చెందే వరకు పోరాటం ఆగదు
- మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



# లక్కోర గ్రామంలో శ్రీమంతం, అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఆగస్టు 19** వేల్పూర్ మండలం, లక్కోర: లక్కోర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి శ్రీమంతం, అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి, తల్లి--బిడ్డ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రత, టీకాల ప్రాధాన్యతపై సిబ్బంది అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యాధికారిని రేణుకఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడీ టీచర్ శ్రీలక్ష్మి సువర్ణ సుమలత గ్రామ సర్పంచ్ దాసరి అపర్ణ ఉప సర్పంచ్ ఆత్మరామ్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఆయాలు తదితరులు . కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య,బీడీ కార్మికుల పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి తీరాల్సిందే

**బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యుడు యమ్.ఏ షాహిద్**



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 19** వృద్ధుల ఆశలపై నీళ్లు ఒక ఇంట్లో ఒకే పింఛన్ ఎందుకు మేము అధికారంలోకి వస్తే రెండు పింఛన్లు ఇస్తాం అని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల వరకు ఊరించి ఉసూరు మనిపించింది. చేయూత పథకంలో ఇచ్చే పింఛన్లలో వృద్ధులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయిచ్చింది. ఇప్పట్లో వృద్ధాప్య పింఛన్లు ఇచ్చే అవకాశం లేనట్లుగా తెలుస్తోంది. ఇటీవల కొత్త పింఛన్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ కూడా ప్రారంభించింది. ఈనెల 31 వరకు కొత్తగా దరఖాస్తులు స్వీకరించడానికి గడువు విధించింది.దివ్యాంగులు,వితంతు,ఒంటరి మహిళలు,చేనేత, గీత కార్మికులకు,దయాసిస్ తదితర వాటి కోసం కొత్త దరఖాస్తు నమూనాను కూడా విడుదల చేసింది.కానీ వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులు మాత్రం స్వీకరించడం లేదు. వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులు కూడా స్వీకరించాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం..




**ప్రజా జ్యోతి బోధన్ ఆగష్టు 19..** బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బోధన్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు కలిసి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగుర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... మానవ జీవితంలో మధుర జ్ఞాపకాలను, సమాజంలోని విభిన్న అంశాలను కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో విశిష్టమైనదని.ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తావద్ద స్థానిక పేదలకు అన్నవితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ సభ్యులు, స్థానిక ఫోటోగ్రాఫర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో చోరీ.



**ఎడపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. ఈ నెల 17వ తేదీ అర్ధరాత్రి నుంచి 18వ తేదీ తెల్లవారుజాము మధ్య గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి ఆభరణాలను అపహరించినట్లు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తెలిపారు. ఆలయంలోని సుమారు 5 గ్రాముల బంగారు పుస్తెలు, 5 తులాల వెండి తోట్లే చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై జైతాపూర్ సర్పంచ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 19** మెండోర మండలంలోని వెంచిర్యాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక సమస్యలను తొలగించాలని గ్రామ ఉప సర్పంచ్ అన్నపూర్ణ దేవి గ్రామంలోనే అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సానుకూలంగా స్పందించి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంచిర్యాల ఉపసర్పంచ్ అన్నపూర్ణాదేవి మధు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు బుకింగ్ యాప్‌తో రైతుల అవస్థలు



**పొతంగల్, ప్రజా జ్యోతి 19 ఆగస్టు.** యాప్ లో ఎరువులు ఉన్నట్లు చూపుతోంది..... తీరా వెళ్తే స్టాక్ లేదంటున్నారు. ఎరువులు బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు తలనొప్పిగా మారింది. గతంలో యూరియా కోసం యాప్ లో బుకింగ్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు ప్రస్తుతం కాంప్లెక్స్ ఎరువులను సైతం యాప్ ద్వారానే తీసుకోవాలని సూచించడంతో సమస్య మరింత తీవ్రమైంది. యాప్ లో బుకింగ్ విధానాన్ని మార్చడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో సెల్ఫోన్ సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో యాప్ లో బుకింగ్ చేసుకోలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు మరోవైపు యాప్ లో కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నట్లు చూపిస్తుండగా, రైతులు సంబంధిత కేంద్రానికి వెళ్లిన తర్వాత స్టాక్ లేదని చెబుతున్నారని వాపుతున్నారు. సరైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సమస్యలు వెంటనే పరిష్కరించి, యాప్ బుకింగ్ లో ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు, సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అనుమానాస్పద స్థితిలో బిజెపి దళిత నాయకుడు మృతి



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 19** మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ దళిత నాయకుడు మేతరి నారాయణ (58) మంగళవారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు శవాన్ని పోస్టుమార్టం నిర్వహించారు బుధవారం రోజు మధ్యాహ్నం ఆయన అంతక్రియలను పూర్తి చేశారు నారాయణకు ముగ్గురు ఆడపిల్లలు కాగా ఒకరికి పెళ్లి అయింది మరో ఇద్దరు కూతుళ్లు చదువుకుంటున్నారు నారాయణ మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు ఆయన బంధువులు సన్నిహితులు కన్నీరు మున్నీరు అయ్యారు అందరితో కలుపుగోలుగా ఉంటు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నారాయణ ముందుండి నడిచేవాడని గ్రామస్తులు గుర్తు చేశారు నారాయణ ఇటీవలే ఇంటికి సమీపంలోనే ఒక షెడ్డు నిర్మించి అందులో దేశికోళ్ల పెంపకం చేస్తున్నట్లు తెలిసింది మంగళవారం చీకటి పడే సమయంలో నారాయణ షెడ్ నుండి ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు షెడ్డులోకి వెళ్లి చూడగ నారాయణ మృతి చెంది పడిఉన్నట్లు గుర్తించారు కొన ఊపిరితో ఉండవచ్చు అన్న భావనతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు కలిసి హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు అప్పటికే నారాయణ మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు కుటుంబ సభ్యులు మొదట గుండెపోటు అని భావించినప్పటికీ నారాయణ ఒంటిపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు....

**నారాయణ మృతి పై సందేహాలు...**

మేతరి నారాయణ మృతి పట్ల పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి ఐదేళ్ల క్రితం నారాయణ వద్ద పదిలక్షల రూపాయలు నగదును తీసుకొని కొందరు వ్యక్తులు ఆయనను మోసం చేసినట్లు సమాచారం ధర్పల్లి కొత్త బస్టాండ్ స్థలాన్ని చూపించి ఇది తమదే అంటు నమ్మించి ఆయన వద్ద 10 లక్షలు భయానగా తీసుకున్నట్లు తెలిసింది అప్పటినుండి ఆయన కుంగుబాటుకు లోనై ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం అప్పు సప్పుచేసి పోగు చేసిన డబ్బులు ఎలా వస్తాయో అని బెంగతో ఆయనకు గుండెపోటు వచ్చి ఉంటుందని ఒక అభిప్రాయం కాగా ఆయనకు పెద్దగా శత్రువులు ఎవరు లేకపోయినప్పటికీ అతని ఒంటిపై గాయాలు ఉండటం కూడా మరో సందేహం పోస్టుమార్టం రిపోర్టు వస్తే గాని ఆయన మృతి పై క్లారిటీ వచ్చే అవకాశం లేదు

# ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు




**డోంగ్లి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** (ప్రజాజ్యోతి) దిన పత్రికలో మంగళవారశీ ప్రచురించిన కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ సిబ్బంది రంగంలోకి శుభ్రత పనులు ప్రారంభించారు. ప్రధాన రోడ్డు పక్కన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలతో పూడుకుపోయిన మురికి కాలువల్లో పూడిక తొలగించారు. శుభ్రం చేస్తున్నామని పారిశుద్ధ్య పనులు ఇంకా కొనసాగుతున్నాయని లింబూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలిపారు. "(ప్రజాజ్యోతి) కథనంతో"స్పందించిన అధికారుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 19** బాల్కొండ మండలంలోని నాగపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్,మాజీ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి పథకం పేదల పాలిట వరం అని తెలిపారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల అధ్యక్షుడు ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, గంగ ప్రసాద్, ప్రవీణ్ గౌడ్, కిషన్ గౌడ్, గంగ మల్లు, రాజు, నాగపూర్ గ్రామ అధ్యక్షులు నరేష్,కృష్ణ, చిన్న నారాయణ, మహేందర్, భూమేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.దు జాబితాను గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డు వద్ద ఉంచామని సర్పంచ్ తెలిపారు. గ్రామస్థులు తమ యొక్క ఓటు నమోదును సరిచూసుకోవాలి కోరారు.

# మహాత్మా జ్యోతి బాపూలే వసతి గృహం ఆకస్మిక తనిఖీ



**బాల్కొండ,(ప్రజా జ్యోతి )ఆగస్టు 19** బాల్కొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ బాలబాలికల పాఠశాల మరియు వసతి గృహాన్ని మండల పరిషత్ అధికారి ఆర్.గంగామోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన వసతి గృహంలో పరిసరాలు, వంటగది,డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థులకు నిబంధనల ప్రకారం మెనూ ప్రకారం పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం అందించాలని,తాగునీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరిసరాలను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని,విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.అలాగే తరగతి గదులను సందర్శించి, విద్యాబోధన తీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి మోహన్ మరియు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ రోడ్డు లోపల బసవేశ్వర గుట్టపై అక్రమ రవాణా చేస్తున్న మురారిని నిలిపివేయాలని తాసిల్దార్‌కు వినతి



**కోటగిరి, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** కోటగిరి మండలంలోని రాంపూర్ రోడ్డులో గల బసవేశ్వర గుట్టపై ఆలయ కమిటీ సభ్యులు గుట్ట నుండి రోజు అక్రమమురాన్ని తవ్వకాలు నిర్వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు గుట్ట పక్కనే గుడికి వెళ్లే ప్రధాన మార్గంలో కూడా తవ్వకాలు నిర్వహిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి తాసిల్దార్ వినతి పత్రం బుధవారం సమర్పించారు. ఈ అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని వాళ్ళు డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కు విన్నవించారు. పక్కనే గౌడ్స్ కులస్తుల గీత వనం ఉన్నందున తవ్వకం వల్ల స్థలాన్ని ఆక్రమించుకునే అవకాశాలు ఉన్నాయంటూ తాసిల్దార్ గారికి వివరించారు. సుమారు దాదాపు ఎకరం పైన అక్రమరాన్ని తీసి రమణ చేయడం జరిగిందన్నారు. దీన్ని వెంటనే నిలిపివేయాలని లేకుంటే మేము అడ్డుకుంటామని తాసిల్దార్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వర ఆలయ కమిటీ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# బోధన్ టౌన్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 19..** బోధన్ పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటోగ్రాఫర్లు, ఫోటో స్టూడియోలు, వీడియో ప్రతినిధులు మరియు ఫోటోగ్రఫీ ప్రియులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిచారు. సీనియర్లకు సన్మానించడం జరిగింది. అలాగే చింత కుంట వృద్దాశ్రమంలో నిత్యాకవసరం వస్తువులు ఇవ్వడం జరిగింది. "ఒక మంచి ఫోటో కేవలం ఒక దృశ్యాన్ని చూపించదు... ఒక జ్ఞాపకాన్ని, ఒక భావాన్ని, ఒక కథను శాశ్వతంగా నిలుపుతుంది." కెమెరా ద్వారా క్షణాలను అందమైన జ్ఞాపకాలుగా మలుస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్‌కు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు! అధ్యక్షులు మురళి కటికల, ఉప అధ్యక్షులు శంకు గణేష్, సెక్రెటరీ అనీల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎర్ర శ్రీకాంత్,మల్లెపూల భాస్కర్,క్యాషియర్ కె. ఉమాకాంత్, ఘా. మధు. గౌరవ అధ్యక్షులు +.అనీల్ గౌడ్, దీ.ప్రభాకర్, ఖ.అశోక్, ఘా.పాండు. తదితరులు పాలుగోన్నారు.

# క్యాసంపల్లిలో వంటగది భవన నిర్మాణానికి భూమిపూజ

## విద్యార్థులకు మెరుగైన మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడమే లక్ష్యం

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. పాఠశాలలో వి బి జి రామ్ జి నిధుల ద్వారా మంజూరైన వంటగది భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజూ అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసేందుకు ప్రత్యేక వంటగది భవనం ఎంతో అవసరమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న వంట సౌకర్యాలకు అదనంగా ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడంతో భోజనం తయారీకి సౌకర్యం కలగడంతో పాటు పాఠశాలలో పరిశుభ్రత, భద్రత మరింత మెరుగుపడే అవకాశం ఉందన్నారు. భూమిపూజ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ నిధుల ద్వారా వంటగది భవనం మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలి**

వంటగది భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సర్పంచ్ సూచించారు. భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి ప్రత్యేక వసతి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వంటగది సౌకర్యం ఉండటం వల్ల వంట సిబ్బందికి కూడా పనులు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.

**పాఠశాల అభివృద్ధికి కృషి**

గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పాఠశాలలో వంటగది భవనం మంజూరు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

**ఘనంగా భూమిపూజ**

భూమిపూజ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ చంద్రకళ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై చర్చించారు. వంటగది భవన నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన మధ్యాహ్న భోజన వసతి అందుబాటులోకి వస్తుందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

# మండల వార్డ్ మెంబర్స్ ఫోరం ప్రత్యేక సమావేశం



**రామారెడ్డి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల వార్డ్ మెంబర్స్ ఫోరం ప్రత్యేక సమావేశం మండల అధ్యక్షులు చెన్నం శెట్టి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వార్డ్ మెంబర్స్ ఐక్యత, వార్డ్ మెంబర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, గౌరవ వేతనం, వార్డ్ మెంబర్స్ హక్కులు మరియు న్యాయమైన డిమాండ్ల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. వార్డ్ మెంబర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వార్డ్ మెంబర్స్ గౌరవం మరియు హక్కుల పరిరక్షణ కోసం ఫోరం తరపున సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు పిప్పిరి లింబాద్రి, ఉపాధ్యక్షులు కరికే సత్యరాజు, సలహాదారులు రెడ్డి మల్లేష్, శ్రీనివాస్, బిట్ల రవి, భాస్కర్, నవీన్, రవి తదితరులు, అలాగే మండలంలోని పలువురు వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# అటవీ భూములపై సమగ్ర సమీక్ష

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన బుధవారం అటవీ భూములకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అటవీ అధికారి నీరజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అటవీ భూముల పరిరక్షణ, వినియోగం, భూ సంబంధిత సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అటవీ భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, భూముల స్థితిగతులపై స్పష్టమైన వివరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అటవీ భూములపై ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూముల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో అటవీ శాఖ, రెవెన్యూ శాఖకు చెందిన అధికారులు పాల్గొని జిల్లాలోని అటవీ భూములకు గిరిజన శాఖ సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై, గుర్తింపు ను నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అలాగే అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, రాష్ట్ర స్థాయికి పంపాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లకు సూచించారు. ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు. నోటీసుల జారీ, క్లెయిమ్‌లు--అభ్యంతరాల పరిష్కారం వంటి ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ..! ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**-- ఫోటోగ్రాఫర్లకు సన్మానం**




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డిలోని మెహర్ బాబా గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రతిభావంతులైన 10 మంది ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. సమాజంలో ఫోటోగ్రఫీ రంగం అందిస్తున్న సేవలను గుర్తిస్తూ, ఫోటోగ్రాఫర్లను అభినందించారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజు, సెక్రటరీ గోపి, ట్రెజరర్ ప్రసాద్, అలాగే రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు రోటేరియన్ సబ్బని కృష్ణ హరి, సెక్రటరీ రోటేరియన్ సోమిశెట్టి సంతోష్ కుమార్, ట్రెజరర్ రోటేరియన్ మటూరి భైరయ్య తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్లు తమ కెమెరా ద్వారా సమాజంలోని ముఖ్యమైన సంఘటనలను, సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు భద్రపరుస్తున్నారని కొనియాడారు. ఫోటోగ్రఫీ రంగంలో ప్రతిభ కనబరుస్తున్న వారిని ప్రోత్సహించడం రోటరీ క్లబ్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఫోటోగ్రాఫర్లలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# సీజనల్ వ్యాధులపై ఏకలవ్య పాఠశాలలో అవగాహన సదస్సు డాక్టర్ సుశాంత్

**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )ఆగస్టు 19:** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ సుశాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుశాంత్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు సోకే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. విద్యార్థుల్లో వ్యాధులపై అవగాహన పెంపొందించేందుకు వారితో ప్రత్యేకంగా మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం హాస్టల్ పరిసరాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్, రాజేందర్, ఆశా వర్కర్ జ్యోతి, హాస్టల్ ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బలో గల ఎం కె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నిజామాబాద్--కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పిఎసి సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల పై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, పిఎసి సభ్యులు, డిసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో అభివృద్ధి పనుల పరిశీలన



**బీర్కూర్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎంపీడీవో పర్యటించి గ్రామంలో నిర్మాణంలో ఉన్న బోర్‌వెల్ రీఛార్జ్ పిట్స్‌ను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్‌సెంటర్, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి ట్యాంకులను పరిశీలించి నిర్వహణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్యం, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయం




**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 19:** ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ కొప్పుల గంగాధర్‌తో పాటు ఫోటోగ్రాఫర్లు నగేష్ యాదవ్, పుల్లేని సతీష్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన ఘటనను చిత్రాల రూపంలో భద్రపరుస్తూ, ప్రజలకు సమాచారాన్ని అందించడంలో ఫోటో గ్రాఫర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ మేకల విఠల్, లయన్ సభ్యులు మేరు భరత్, సతీష్ యాదవ్, పరచు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కు అంతరాయం.. చెట్ల తొలగింపు......

**సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రికి ఆరో వార్డు సభ్యులు నరేష్ ధన్యవాదాలు**



**డోంగ్లి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్లను బుధవారం తొలగించారు. స్థానిక హనుమాన్ ఆలయం వద్ద ఏపుగా పెరిగిన పలు చెట్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నాయి. దీంతో ఇటీవల మండల కేంద్రంలో నిర్వహించిన విద్యుత్ పరిష్కార వేదికలో సదురు చెట్లల ను తొలగించాలని ఆరో వార్డు సభ్యులు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. తాజాగా విద్యుత్ అధికారుల చొరవతో ఆ గ్రామ సర్పంచ్ ఉషా-సంతోష్ మేస్త్రీ జీపీ కార్యదర్శితో కలిసి చెట్ల కొమ్మలను తొలగించారు. అదేవిధంగా ఓల్టేజ్ సమస్య రాకుండా కరెంటు వైర్లను సరి చేయించారు. దీంతో ఆరో వార్డు సభ్యులు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిబంధనల ప్రకారమే అమ్మకాలు జరపాలి



**డోంగ్లి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అమ్మకాలు జరపాలని మండల వ్యవసాయ అధికారి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుల్లో రసాయన ఎరువు మందులను పరిశీలించి, శాంపిళ్ల ను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతుకు ఒరిజినల్ రసీదులు అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి ఐక్యంగా పనిచేయాలి




**గాంధారి, ఆగస్టు 19(ప్రజాజ్యోతి )** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధారిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఫొటోగ్రఫీ రంగ అభివృద్ధితోపాటు ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి సంఘటితంగా కృషి చేయాలని సభ్యులు అన్నారు.అనంతరం గాంధారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు, వైద్య సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. ఫొటోగ్రఫీ వృత్తితోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యుడు ప్రభు, కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ సతీష్‌రావు, గాంధారి మండల యూనియన్ అధ్యక్షుడు అను, కార్యదర్శి శేఖర్, కోశాధికారి సాయికుమార్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు పోశెట్టి, బస్సి రాము, సంతు, సురేష్, వెంకట్, నవీన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మలేరియా నిర్మూలన కర్త రోనాల్డ్ రాస్

నేటికి 129 ఏళ్లు ప్రపంచ మలేరియా దినోత్సవం

గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** సాధారణంగా హానికర జీవులు శరీరంలోకి ప్రవేశించి అశ్వస్థత కలిగించే పరిస్థితిని వ్యాధి అంటారు. అనేక రకాల వాహక జీవుల వల్ల విభిన్నమైన వ్యాధులు సంభవిస్తున్నాయి. మన దేశం వంటి ఉష్ణ మండల దేశాలలో ప్రజలు ఎదుర్కొనే వ్యాధులలో మలేరియా ప్రధానమైనది. మలేరియా వ్యాధికారక క్రిముల మీద సుధీర్ఘంగా 16 ఏళ్ల పాటు మన దేశంలో పరిశోధన చేసిన విదేశీ శాస్త్రవేత్త సర్ రొనాల్డ్ రాస్. ఈ కృషికి ఆయనకు నోబెల్ పురస్కారం లభించింది. మలేరియా జ్వరానికి 'ప్లాస్మోడియం' అనే సూక్ష్మక్రిమి కారణమని, ఈ పరాన్నజీవి అనాఫిలిస్ అనే ఆడదోమల ద్వారా సంక్రమిస్తాయని రాస్ ఆగస్టు 20, 1897న నిర్ధారించారు. సర్ రోనాల్డ్ రాస్ బ్రిటిష్ వంశమునకు చెందినప్పటికీ అతడు మాత్రం 1857, మే 13న నేటి ఉత్తరాఖండ్ లోని ఆల్మోరాలో జన్మించారు. తండ్రి సర్ కాంప్ బెల్ క్లాయే గ్రాంట్ రాస్ మిలటరీలో మేజర్ హోదాలో పని చేశారు. రోనాల్డ్ రాస్ ఎనిమిదవ ఏటనే చదువుకోసం ఇంగ్లండ్ వెళ్లాడు. రాస్ కు గణితం, చిత్రలేఖనం అంటే ఆసక్తి ఉన్నప్పటికీ తండ్రి ఆదేశం మేర 1881లో ఇండియన్ అకాడమీలో చేరి మెడిసిన్ పూర్తి చేశాడు. ఆ సమయంలో రాస్ చాలా మంది మలేరియా రోగులకు వైద్యం చేశారు. రాస్ బెంగళూరులో ఏడేళ్లు వైద్యాధికారిగా పనిచేశారు. ఆయన నివసించిన బంగళాలో దోమలు విపరీతంగా ఉండేవి. అక్కడే ఒక పీపా నిండా నిలవ నీరు ఉండి, దాని నిండా దోమ లార్వాలు ఉండేవి. ఆ నీటిని రాస్ పార బోశారు.

దోమలు తగ్గాయి. ఇలా దోమలను తొలగిస్తే మలేరియాను కూడా నిర్మూలించవచ్చునని ఆయన ఆలోచించారు. అప్పటికే మలేరియా కారణంగా దాదాపు పది లక్షల మంది చనిపోయారు. పరిశోధన మీద ఆసక్తితో రాస్ మళ్లీ ఇంగ్లండ్ వెళ్లి, మైక్రోస్కోప్ మెలకువల మీద డిప్లొమా చేశారు. 1894–1895 లో రెజిమెంట్ వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. అక్కడ కూడా మలేరియా పరాన్నజీవి మీద పరిశోధన మొదలుపెట్టారు. అప్పుడే డాక్టర్ పాట్రిక్ మాన్సన్ తో పరిచయం ఏర్పడింది. అతడు రాస్ పరికల్పనకు 'దోమలు ఫైలేరియాతో పాటు మలేరియా కూడా తీసుకువెళతాయి' అనే సిద్ధాంతాన్ని జతచేశాడు. మలేరియా సూక్ష్మక్రిములు దోమలలోకి ప్రత్యేకమైన పద్ధతిలో ప్రవేశిస్తాయి. మలేరియా వ్యాధికి కారణమని భావిస్తున్న అనాఫిలస్ దోమ మనిషిని కుట్టినప్పుడు కొంత ద్రవం శరీరంలోకి ప్రవేశించడం వల్ల వ్యాధి సోకుతుంది. 1897లో రాస్ సికింద్రాబాద్ వచ్చాడు. ఒకసారి గోడమీద మచ్చల రెక్కల దోమలు కనిపిస్తే వాటిని ఛేదనం చేసి మైక్రోస్కోప్ లో పరిశీలించాడు. మలేరియా వ్యాధిగ్రస్తులైన వారి రక్తం గ్రహించి, తరువాత దోమలలోని ప్రతి కోణాన్ని పరిశీలించాడు. 1897, ఆగస్టు 5న రాస్ సహాయకుడు కొన్ని మచ్చల రెక్కల దోమలను సేకరించి తెచ్చాడు. మలేరియా రోగిని దోమ కుట్టేలా చేసి, ఆ రోగి రక్తాన్ని పరిశీలిస్తే అర్ధచంద్రాకారపు నిర్మాణాలు కనిపించాయి. 1897, ఆగస్టు 20న జరిపిన మరో పరిశోధనలో 12 మైక్రాన్ల వ్యాసమున్న స్పష్టమైన గుండ్రని కణాలు దోమ ఉదరంలో కనిపించాయి. దాని ఉదరంలోని ప్రతికణంలో నల్లని మచ్చలు ఉన్నాయి. తరువాత రాస్ మలేరియా నివారణ మార్గాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన అంతా మన తెలంగాణలోని సికింద్రాబాద్ లోనే కొనసాగింది. ఎల్లప్పుడూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, నీరు నిలువ ఉండకుండా చూసుకోవడం, నీటిపై బ్లీచింగ్ చల్లడం, దోమలు కుట్టకుండా మస్కిటో రిపలెంట్స్ వాడటం వల్ల ప్రధానంగా మలేరియాను నివారించవచ్చు. మలేరియా కారక క్రిమి ప్లాస్మోడియం పరాన్నజీవి అనాఫిలిస్ అనే ఆడదోమల ద్వారా సంక్రమిస్తాయని రాస్ ఆగస్టు 20, 1897న నిర్ధారించారు. ఈ వైద్యరంగ పరిశోధనకు గాను రాస్ కు 1902లో నోబెల్ బహుమతి కూడా లభించింది. 1926 లో అతను రాస్ ఇనిస్టిట్యూట్, హాస్పిటల్ ఫర్ ట్రాపికల్ డిసీజెస్ లకు డైరెక్టర్–ఇన్–చీఫ్ అయ్యాడు. రాస్ అనారోగ్యంతో 1932, సెప్టెంబర్ 16 న తుది శ్వాస విడిచారు. ఆయన మలేరియాను నిర్ధారించిన ఆగస్టు 20వ తేదీని ప్రపంచ మలేరియా దినంగా పాటిస్తున్నారు. అతను హైదరాబాదు నగరంలో తన పరిశోధన జరిపిన ప్రాంతమును మినిస్టర్స్ రోడ్ గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు సర్ రోనాల్డ్ రాస్ రోడ్ అనేవారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణకు ముందే సమగ్ర నిల్వ ప్రణాళిక సిద్ధం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నిల్వ పరిస్థితిని సమీక్షించారు. అక్టోబర్ 2026 చివరి వారం నుంచి కొత్త ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున, అప్పటిలోగా అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ల పరిధిలో ధాన్యం నిల్వకు అనువైన ప్రభుత్వ, ఖాళీ భూములను గుర్తించి, క్యాప్ నిల్వ మరియు సైలో బ్యాగ్ నిల్వ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇతర సంస్థల వద్ద ఉన్న ఖాళీ గోదాములను ధాన్యం నిల్వకు వినియోగించుకునేలా ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుత సామర్థ్యానికి అదనంగా మరిన్ని నిల్వ కేంద్రాలను గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర గోదాముల సంస్థ అధికారులను ఆదేశించారు. డిఫాల్ట్ రైస్ మిల్లుల ప్రాంగణాల్లో నిల్వ ఉన్న మొక్కజొన్న, జొన్నలను ఖాళీ చేయించేందుకు పెండింగ్‌లో ఉన్న విడుదల ఉత్తర్వులను వేగవంతం చేయాలని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. తద్వారా ఆ ప్రాంగణాలను కొత్త సీజన్ ధాన్యం నిల్వకు వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్డ్ రైస్ బకాయిలు ఉన్న మిల్లర్లు మిల్లింగ్, ధాన్యం డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి, కొత్త ధాన్యం రాకకు ముందే మిల్లుల సామర్థ్యాన్ని ఖాళీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు తమ ఖాళీ ప్రాంగణాలను ధాన్యం నిల్వకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. న్యాయపరమైన వివాదాల్లో ఉన్న నిల్వ ప్రాంగణాలకు సంబంధించి అవసరమైన న్యాయపరమైన అనుమతులను సత్వరమే పొందేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ ఆధీనంలో ఉన్న ఖాళీ గోదాములు, నిల్వ ప్రాంగణాలు, అందుబాటులో ఉన్న స్థలాల పూర్తి వివరాలను ఆలస్యం చేయకుండా అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖల వివరాలను సమీకరించి సమగ్ర జిల్లా ధాన్యం నిల్వ ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. "కొత్త సీజన్ ధాన్యం జిల్లాకు చేరుకునే సమయానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేయాలి. ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేసి, రైతుల నుంచి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలి. ధాన్యం నిల్వకు సంబంధించిన చర్యలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది" అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. పై అంశాలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన సమగ్ర నివేదికను వారం రోజుల్లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నిల్వ సామర్థ్యం, ధాన్యం సేకరణకు సంబంధించిన ఏర్పాట్లపై శాఖల వారీగా సాధించిన పురోగతిని నిశితంగా పర్యవేక్షిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ పాల్గొన్నారు.

## వాలీబాల్ అకాడమీకి పేట్ సంగం విద్యార్థి ఎంపిక



**గాంధారి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పేట్‌సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బస్సి అర్జున్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వాలీబాల్ అకాడమీ, సిద్దిపేటకు ఎంపికయ్యాడు. జూలైలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో అర్జున్ ప్రతిభ కనబరచడంతో అకాడమీకి ఎంపిక చేసినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.వాలీబాల్ క్రీడలో ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి ఎదగడానికి అకాడమీ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. అర్జున్ అకాడమీకి ఎంపిక కావడంపై గ్రామ నాయకులు, యువకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఫామ్ పాండ్ల నిర్మాణానికి అర్హులైన రైతులను గుర్తించాలని ఎంపీడీఓ తాహెరా బేగం



**ఎల్లారెడ్డి, ఆగస్టు -19(ప్రజా జ్యోతి )** ఫామ్ పాండ్ల నిర్మాణానికి అర్హులైన రైతులను గుర్తించాలని ఎంపీడీఓ తాహెరా బేగం అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏఈవోలతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తాహెరా బేగం మాట్లాడుతూ..భూగర్భ జలాలు లేకుండా సాగు చేయని భూములను సాగులోకి తీసుకురావలని, వర్షాధార పంటలకు నీటి వసతి కల్పించేందుకు ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు.మండలంలో ని ప్రతి గ్రామంలోనూ గ్రౌండ్ వాటర్ లేకుండా వ్యవసాయం చేయకుండా ఉన్న భూములను, అలాగే పెద్దకారు రైతులను గుర్తించాలని ఆదేశించారు. ప్రతి ఏఈవో తమ పరిధిలోని గ్రామాల్లో నీటి సౌకర్యం లేని, ప్రస్తుతం బీడుగా ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా తయారు చేయాలన్నారు. అందులో పెద్దకారు రైతులకు ప్రాధాన్యత ఇస్తూ, ఫామ్ పాండ్ నిర్మాణానికి ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలని, ఫామ్ పాండ్ వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి, రబీ, వేసవి పంటలకు ఉపయోగించుకోవడానికి ఫామ్ పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీడీఓ తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నెలాఖరులోగా పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఏఈవో లను కొరకు. సమావేశంలో సంబంధిత ఏఈవోలు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ యూనియన్ సభ్యులకు ప్లాటు రిజిస్ట్రేషన్

-- ఇచ్చిన మాటకు కట్టుబడిన ఎమ్మెల్యే

-- కాటిపల్లి వెంకట రమణారెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఈ సందర్భంగా ప్రపంచ వీడియో అండ్ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా పోటో గ్రాపర్ యూనియన్ కి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించిన కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి పట్టణ పోటో మరియు విడియో ల్యాబ్ సంక్షేమ సంఘం సభ్యులకి గతంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సొంత ప్లాట్ రిజిస్ట్రేషన్ ఖర్చులతో సహా రిజిస్ట్రేషన్ చేయించి అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డే సందర్భంగా సంఘం సభ్యులకి రిజిస్ట్రేషన్ ప్రతులను అందజేసిన బీజేపీ నాయకులు ఈ సందర్భంగా మెహెర్ బాబా కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ సమిష్టిగా సంఘం ఉండాలనే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా అనేక కుల సంఘాలకు, యూనియన్ లకు తన స్వంత డబ్బులతో పనులు చేయించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గతంలో ఫోటోగ్రాఫర్ మరియు విడియో ల్యాబ్ సంక్షేమ సంఘం వారికి స్థలం రిజిస్ట్రేషన్ డబ్బులు కూడా తానే పెట్టుకొని చేయించారని, సమిష్టిగా అందరూ కలిసి ఉండాలని ఉద్దేశం. భవిష్యత్తులో కూడా ఎలాంటి అవసరం ఉన్నా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.


## అంగన్వాడీ చిన్నారులకు దుస్తుల పంపిణీ



**ఎల్లారెడ్డి, ఆగస్టు -19(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడి తాండలోని అంగన్వాడి చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను తాండ సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ నాయక్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులరాలు ప్రియాంక గణేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారి పిల్లలకు విద్య అభివృద్ధితో పాటు మంచి పౌష్టికాహారం సరఫరా చేస్తోందన్నారు. చిన్నారులకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. చిన్నారులను తలిదండ్రులు అంగన్వాడీలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబి పర్సు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు,చిన్నారి పిల్లల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడికి ఉపాధ్యాయుడి బాసట

తాను పనిచేసే పాఠశాలలోనే కుమార్తెకు విద్య



**గాంధారి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం మాటల్లో కాకుండా ఆచరణలో చూపిస్తూ పేట్‌సంగం జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్‌రాథోడ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల వైపు చాలామంది తల్లిదండ్రులు మొగ్గుచూపుతున్న సమయంలో తన పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివిస్తున్నారు.తాను విధులు నిర్వహిస్తున్న జడ్పీ ఉన్నత పాఠశాల పేట్‌సంగంలోనే తన కుమార్తె సాయి నివియ రాథోడ్‌ను ఆరో తరగతిలో చేర్పించారు. మరో కుమార్తె సాయి చెల్సియా రాథోడ్ హైదరాబాద్‌లోని హకీంపేట్ తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో చదువుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే అవకాశాలు, క్రీడలకు ప్రాధాన్యం ఉంటుందని లక్ష్మణ్‌రాథోడ్ తెలిపారు. ప్రభుత్వ విద్యపై తనకు ఉన్న నమ్మకంతోనే పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిస్తున్నట్లు చెప్పారు.తాను పిల్లలకు బోధిస్తున్న పాఠశాలపైనే వారి భవిష్యత్తును నమ్మి అప్పగించగలగాలని, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ పిల్లలను కూడా ప్రభుత్వ బడుల్లో చదివించాలని సూచించారు. ఆయన నిర్ణయం ఇతర తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలుస్తోంది.

## సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై అవగాహన



**ఎల్లారెడ్డి, ఆగస్టు 19(ప్రజా జ్యోతి )** సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్పరిణామాలు రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండలం జంగమాయపల్లి గ్రామంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సైబర్ నేరాల నుంచి అపరిచిత లింకులు, ఓటీపీలు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికీ బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పుకోవద్దని అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సమాజ జీవితాలపై పడే దుష్పరిణామాలను వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మద్యం సేవించి వాహనం నడపవద్దని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్రహ్మణ్య చారి, సర్పంచ్ రాములు, పీఏసీఎస్ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, ఉప సర్పంచ్ సిద్ధి రాములు, సెక్రటరీ ప్రదీప్, జీపీఓ వెంకట రమణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన ఉపసర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**గాంధారి, ఆగస్టు 19(ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని నేరల్‌తండాకు చెందిన ఉపసర్పంచ్, సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ చిన్నపాము కాటుకు గురయ్యారు. చికిత్స నిమిత్తం కామారెడ్డిలోని జీవధాన్ ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి నెహ్రూను పరామర్శించారు.నెహ్రూ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాసంపల్లిలో వంటగది భవన నిర్మాణానికి భూమిపూజ

**విద్యార్థులకు మెరుగైన మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడమే లక్ష్యం**

**సర్పంచ్ అడపా శ్యామ్**



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజూ అందించే మధ్యాహ్న భోజనాన్ని మరింత పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి అందించేందుకు వంటగది భవనాన్ని నిర్మించనున్నారు. వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి. పథకం కింద రూ.4.40 నాలుగు లక్షల నలభై వేల రూపాయలు నిధులతో మంజూరైన కిచెన్ షెడ్ భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు.

గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో హెప్సీబా రాణి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి ప్రత్యేక వసతి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో పాటు పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రస్తుతం వంటకు ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ప్రత్యేక కిచెన్ షెడ్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తయితే వంట సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు భోజనాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి విద్యార్థులకు అందించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

భూమిపూజ సందర్భంగా ఎంపీడీవో హెప్సీబా రాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందన్నారు. క్యాసంపల్లి ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన రూ.4.40 లక్షల నిధులను సద్వినియోగం చేసుకుని కిచెన్ షెడ్ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత నిబంధనల ప్రకారం పనులను పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీతో పాటు గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని కోరారు.

త్వరగా నిర్మాణం పూర్తి చేయాలి

సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే గ్రామ పంచాయతీ ప్రధాన లక్ష్యమన్నారు. కిచెన్ షెడ్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాలను సమకూర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం

క్యాసంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కిచెన్ షెడ్ భవనం మంజూరు కావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వంటగది నిర్మాణం పూర్తయితే మధ్యాహ్న భోజన తయారీకి ప్రత్యేక వసతి ఏర్పడటంతో పాటు విద్యార్థులకు మరింత పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందే అవకాశం ఉంటుందని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడటం వల్ల విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

ఘనంగా భూమిపూజ

భూమిపూజ అనంతరం పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలపై అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది చర్చించారు. కిచెన్ షెడ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో హెప్సీబా రాణి, సర్పంచ్ అడప శ్యామ్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జోగినాయుడు జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా టై, బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సన్యాసి నాయుడు తన తండ్రి జోగినాయుడు జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్వయంగా టై, బెల్టులను అందజేసి విద్యార్థుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు సిద్ధరామ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సన్యాసి నాయుడు తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ముందుకు వచ్చి సహాయం చేయడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సన్యాసి నాయుడు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఉచితంగా టై, బెల్టులు అందించడం మంచి కార్యక్రమమని అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థుల కోసం సేవా కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయుడు సన్యాసి నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి అవసరాలకు తోడ్పాటునందించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు టై, బెల్టులు అందడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమం నిర్వహించిన సన్యాసి నాయుడుకు గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు ఊరట వయోపరిమితి రెండేళ్లు పెంపు!

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో యూనిఫామ్ ధరించి సమాజానికి సేవ చేయాలనే లక్షల మంది నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయంతో భారీ ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా నోటిఫికేషన్ల ఆలస్యం, కరోనా తదనంతర పరిణామాల వల్ల వయసు మించిపోయి ఆందోళన చెందుతున్న అభ్యర్థుల విన్నపాలను ప్రభుత్వం సానుకూలంగా మన్నించింది. ఈ క్రమంలోనే వివిధ యూనిఫామ్ సర్వీసెస్ శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు గరిష్ట వయోపరిమితిని అదనంగా మరో రెండేళ్లు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తాజా జీవో నెంబర్ 122 ప్రకారం రాష్ట్రంలోని ఏడు ప్రధాన యూనిఫామ్ శాఖల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు లభించనుంది. ఇప్పటికే మే 18, 2026 నుంచి ప్రభుత్వం ఐదేళ్ల వయోపరిమితి పెంపును అమలు చేస్తోంది. ఇప్పుడు దానికి అదనంగా మరో రెండేళ్ల

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం





**కామారెడ్డి టౌన్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై సమాజానికి ఆదర్శంగా నిలిచేలా ఉపాధ్యాయులు ఆచరణలో మార్పును చూపించారు. ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లను, టీ, తాగునీటి కోసం స్టీల్ గ్లాసులను వినియోగిస్తూ పర్యావరణహితమైన విధానాన్ని పాటించారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని పీఎంశ్రీ బాలుర ఉన్నత పాఠశాల, చిన్నమల్లారెడ్డిలో బుధవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సీఆర్‌పీలు హాజరయ్యారు. సమావేశం సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని ప్లాస్టిక్ ప్లేట్లలో కాకుండా స్టీల్ ప్లేట్లలో స్వీకరించారు. అలాగే టీ, తాగునీటికి కూడా స్టీల్ గ్లాసులను ఉపయోగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, గాలి కాలుష్యానికి కారణమవుతున్నాయని పేర్కొన్నారు. రోజువారీ జీవితంలో ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను తగ్గించి, పునర్వినియోగం చేసుకునే వస్తువులను వినియోగించడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి ముందుకు రావాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలల నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ ఆచరణ ద్వారా విద్యార్థులకు ఆదర్శంగా నిలిస్తే, వారిలో పర్యావరణంపై మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా స్టీల్, గాజు, వస్త్రం వంటి పునర్వినియోగ వస్తువులను వినియోగించే అలవాటును ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎల్లయ్య, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై తమ నిబద్ధతను చాటుకున్నారు.

# నాగిరెడ్డిపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట, ఆగస్టు 19(ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటో, వీడియో గ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్-జాక్వెస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడు షేక్ రియాజ్ తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఫోటోగ్రఫీ రంగ అభివృద్ధికి డాగురె చేసిన కృషిని సభ్యులు కొనియాడారు. ఫోటోగ్రఫీని ఒక వృత్తిగా మాత్రమే కాకుండా కళగా చూడాలని, సమాజంలో జరుగుతున్న మంచి చెడులను కెమెరా ద్వారా ప్రజలకు చేరవేసే బాధ్యత ఫోటోగ్రాఫర్లపై ఉందని స్పీకర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ రియాజ్, ఉపాధ్యక్షులు నాగరాజు, సెక్రెటరీ వాజాహత్, క్యాషియర్ ఫరూక్, కుటుంబ భరోసా ఇంచార్జ్ నర్సాగౌడ్ తో పాటు రమేష్, సాయిబాబా, రాజు, రాములు, దత్తు, కొండరాజు, ఉమర్, గణేష్ తదితర మండల ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో రెండు ఇళ్లలో చోరీ కేసు ఛేదన -- నిందితుడి అరెస్ట్



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 19:** బీర్కూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడాది క్రితం జరిగిన రెండు ఇళ్లలో చోరీ కేసును పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఛేదించారు. కర్ణాటకకు చెందిన సకత్ గోపిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 2025 ఆగస్టు 1న సాయంత్రం బీర్కూర్‌లోని ఓ ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారు. అదే రాత్రి ఎదురుగా ఉన్న మరో ఇంటి తాళం పగలగొట్టి బీరువాలోని రూ.2,000 నగదును అపహరించారు. రెండు ఘటనల్లో మొత్తం రూ.22 వేల విలువైన వస్తువులు చోరీకి గురైనట్లు ఫిర్యాదులు అందాయి. కేసు నమోదు చేసిన పోలీసులు బాన్సువాడ డీఎస్పీ, రూరల్ సీఐ పర్యవేక్షణలో బీర్కూర్ ఎస్సై ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగించి సకత్ గోపిని అనుమానితుడిగా గుర్తించారు. బుధవారం మహారాష్ట్ర నుంచి బోధన్ వైపు వెళ్తున్న సమయంలో బరంగేడిగి గ్రామం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న అతడిని పెట్రోలింగ్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో ఏడాది క్రితం బీర్కూర్ పరిధిలో చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు.

**గతంలోనూ చోరీ కేసు**

నిందితుడు సకత్ గోపి 2022లో బిచ్కుంద పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసులోనూ రిమాండ్‌కు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. నేరాల ఛేదనలో సాంకేతిక పరిజ్ఞానం, ఫింగర్‌ప్రింట్, సీసీ కెమెరాల వినియోగంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

# లోకోటి జగదీష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ఇటీవల మృతి చెందిన ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకోటి జగదీష్ రావు కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. బుధవారం గ్రామానికి చేరుకున్న ఆయన జగదీష్ రావు కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జగదీష్ రావు మృతి ఎంతో బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

జగదీష్ రావు కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, గౌరీ నవీన్ కుమార్, కామారెడ్డి సేవాదళ్ మండల అధ్యక్షులు ప్రణీత్ కుమార్, వార్డు మెంబర్లు అజీజ్, శ్రీనివాస్, చిన్న సాయిలు, రాజేందర్, గణేష్, ప్రవీణ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు కూడా పాల్గొని జగదీష్ రావు కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

## బిజినెస్

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 325 పాయింట్లు పతనం.. నిఫ్టీ వరుసగా ఏడో రోజూ లాస్




భారత స్టాక్ మార్కెట్ బుధవారం నష్ట?ల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 325 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 76 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ వరుసగా ఏడో సెషన్‌లో కూడా నష్టపోవడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 77,218.05 పాయింట్ల వద్ద నష్టాల్లోనే ప్రారంభమైంది. ఆ తర్వాత రోజంతా ట్రేడింగ్ నష్టాల్లోనే కొనసాగింది. సెన్సెక్స్ గరిష్టంగా 77,347.81 పాయింట్లను చేరి, కనిష్టంగా 76,822.89 పాయింట్లకు చేరింది. రోజులో సగటున 524.92 పాయింట్లు నష్టపోయింది. చివరకు 325.78 పాయింట్ల (0.42 శాతం) నష్టంతో 76,909.68 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 76.60 పాయింట్లు (0.32 శాతం) నష్టపోయి 24,078.30 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ ఇలా నష్టాల బాటలో ముగియడం ఇది వరుసగా ఏడోసారి. మరోవైపు బ్రాడర్ మార్కెట్ కూడా నష్టాల్లోనే ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.59 పాయింట్లు (0.01 శాతం), బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 67.12 పాయింట్లు (0.73 శాతం) నష్టపోయింది. నిఫ్టీ ఐటీ షేర్లు 0.73 శాతం లాభపడగా, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 0.55 శాతం, నిఫ్టీ ఆటో 0.27 శాతం నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, టైటాన్, సన్ ఫార్మా, కోటక్ బ్యాంక్ లాభాల్లో ముగిశాయి. వీటిలో హెచ్‌సీఎల్ టెక్ షేర్లు 1.73 శాతం లాభపడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఐటీసీ, బజాజ్ ఫినాన్స్, హిందుస్తాన్ యునీలివర్ షేర్లు నష్టపోయాయి. వీటిలో పవర్ గ్రిడ్ షేర్లు 2 శాతం నష్టాలు చవిచూశాయి. డాలర్‌తో రూపాయి స్వల్పంగా.. 2 పైసలు తగ్గింది. 95.76 వద్ద కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 91 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,368 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### యూజ్డ్ కార్ లోన్లకు గిరాకీ

**ముంబై, ఆగస్టు 19:** మార్కెట్‌లో సెకండ్ హ్యాండ్ కార్లకు గిరాకీ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీనికి తగ్గట్టుగానే దాని ఫైనాన్సింగ్‌కూ భారీగా ఆదరణ ఉంటున్నది. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ క్రిఫ్ హై మార్క్ బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. కొత్త కార్ల లోన్ మార్కెట్‌తో పోల్చితే యూజ్డ్ కార్ లోన్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతున్నట్టు తేలింది. గత ఐదేండ్లలో న్యూ ఆటో లోన్ పోర్ట్‌ఫోలియో 17.6 శాతం పెరిగింది. 2021 జూన్‌లో రూ.4.4 లక్షల కోట్లుగా ఉంటే.. 2026 జూన్‌లో రూ.9.9 లక్షల కోట్లకు చేరింది. ఇదే సమయంలో యూజ్డ్ కార్ ఫైనాన్సింగ్ 26.2 శాతం వృద్ధితో రూ.1.3 లక్షల కోట్లకు ఎగిసింది. 2021 జూన్‌లో ఇది కేవలం దాదాపు రూ.40,000 కోట్లుగానే ఉన్నట్టు క్రిఫ్ హై మార్క్ తెలిపింది. మార్కెట్‌లో కొత్త వాహనాలను కొనాలంటే కనీసం రూ.5-6 లక్షలైనా పెట్టాల్సి వస్తున్నది. ఎక్కువగా రూ.5-10 లక్షల శ్రేణి వాహనాలకు గిరాకీ ఉంటుండగా, వాటికి తగ్గ లోన్లే తీసుకుంటున్నారు.

# చెలామణిలో 17,600 కోట్ల నోట్లు

ప్రపంచంలో అత్యధికంగా వినియోగంలో ఉండే కరెన్సీల్లో అమెరికా డాలర్, ఐరోపా దేశాల యూరో ముందు స్థానాల్లో ఉంటాయి. అయితే నోట్ల సంఖ్యా పరంగా చూస్తే, వీటి కంటే దేశీయ కరెన్సీ అయిన రూపాయి (వివిధ విలువలు కలిగినవి రూ. 1, 5, 10, 20, 50, 100, 200, 500) నోట్లే ఎక్కువని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్ శిరీష్ చంద్ర ముర్ము తెలిపారు. జకార్తాలో జరిగిన బ్యాంక్ ఆఫ్ ఇండొనేషియా క్యాష్ మేనేజ్‌మెంట్ సదస్సులో ఆయన ఈ గణాంకాలను వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో 17,600 కోట్ల కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా చెలామణిలో ఉన్న డాలర్ నోట్లు 5,600 కోట్ల కంటే ఇవి 3 రెట్లు ఎక్కువ. యూరో నోట్ల సంఖ్య 3000 కోట్లు కాగా, వీటితో పోలిస్తే 6 రెట్లు అధికం.

**ఏటా 3,000 కోట్ల కొత్త నోట్లు:** మన దేశంలో లావాదేవీలకు ఎక్కువగా తక్కువ విలువ కలిగిన నోట్లను వినియోగిస్తారు. కొంచెం ఎక్కువ ధర లావాదేవీలు నిర్వహించడానికి ఎక్కువ సంఖ్యలో నోట్లు అవసరమవుతాయి. దేశంలో ఏటా 3,000 కోట్ల వరకు కొత్త నోట్లను ఆర్‌బీఐ ముద్రిస్తోంది. అదే సమయంలో పాడైపోయిన లేదా వాడకానికి పనికిరాని దాదాపు 2,100 కోట్ల నోట్లను ఏటా ధ్వంసం చేస్తోంది.

**డిజిటల్ పెరిగినా తగ్గని నగదు:** యూపీఐ, డిజిటల్ లావాదేవీలు దూసుకెళ్తున్నా, దేశంలో నగదు చెలామణి రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోందని ఆర్‌బీఐ పేర్కొంది. నోట్ల ముద్రణ, పాత నోట్ల మార్పిడి ఖర్చులను తగ్గించడానికి పాలిమర్ నోట్లను తీసుకురావడానికి ఆర్‌బీఐ అడుగులు వేస్తోంది.



# ఐపీవోలకు గ్రే మార్కెట్ జోష్

**జత కలసిన లాభాల లిస్టింగ్**
**పలు ఇష్యూలకు భారీ స్పందన**
**'ఫోమో'తో రిటైల్ ఇన్వెస్టర్ల క్యూ**

కొద్ది రోజులుగా సెకండరీ మార్కెట్లు కన్సాలిడేషన్ బాటలో సాగుతుంటే.. మరోపక్క ప్రైమరీ మార్కెట్లు పలు ఇష్యూలతో సందడి చేస్తున్నాయి. ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను అందుకోవడంతోపాటు.. లాభాల లిస్టింగ్‌తో ఐపీవో మార్కెట్లో జోష్ పెంచుతున్నాయి. ఫలితంగా కొత్త ఇష్యూలకు గ్రే(అనధికార అన్‌లిస్టెడ్) మార్కెట్లో ప్రీమియం పెరుగుతోంది. వెరసి ఇన్వెస్టర్లకు బస్ మిస్సవుతున్నామన్న ఆందోళన(ఫోమో) పెరిగి దరఖాస్తు చేసేందుకు క్యూ కడుతున్నారు. తాజాగా లిస్టయిన షిప్‌రాకెట్ ఇష్యూ ధర రూ. 97కాగా.. రూ. 143 వద్ద నిలిచింది. రూ. 285 ధరతో పోలిస్తే బెహారీలాల్ ఇంజనీరింగ్ రూ. 503 వద్ద స్థిరపడింది. ఇక ప్రస్తుతం మిల్కీ మిస్ట్ డెయిరీ(రూ. 140) తాజాగా 10 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ. 200 వద్ద ఫ్రీజయ్యింది. ఈ బాటలో మాల్బియో(రూ. 807) రూ. 1,177కు ఎగసి రూ.1,037 వద్ద ముగిసింది. ధూత్ ట్రాన్స్‌మిషన్(రూ. 871) రూ. 1,404 వద్ద, టెక్నోక్రాఫ్ట్(రూ. 212) రూ. 315 వద్ద, ఎంవీ ఎలక్ట్రోసిస్టమ్స్(రూ. 425) రూ. 570 వద్ద ముగిశాయి.

**అనధికార ప్రీమియం...**

ఇటీవల పలు కంపెనీలు లాభాలతో లిస్టవుతుండటంతో ఐపీవోకు వచ్చే కంపెనీల షేర్లు ముందుగా ట్రేడయ్యే అనధికాం (గ్రే) మార్కెట్లో ప్రీమియం పలుకుతున్నాయి. ఫలితంగా కొత్త ఇష్యూలకు చిన్న ఇన్వెస్టర్లు క్యూ కడుతున్నారు. దీంతో షిప్‌రాకెట్‌కు రిటైలర్ల విభాగంలో 46 రెట్లు, బెహారీ లాల్‌కు 53 రెట్లు అధికంగా స్పందన లభించింది. ఈ బాటలో ఆగ్మెంట్, టెంపుస్స్, సన్‌షైన్ పిక్చర్స్, స్కైవేస్ ఎయిర్, లలితా జ్యువెలరీ ఇష్యూలకు గ్రే మార్కెట్లో ప్రీమియం ధర పలుకుతోంది. రూ. 2,600 కోట్ల సమీకరణ లక్ష్యంగా హారిజన్ ఇండస్ట్రియల్ పార్క్స్, రూ. 1,700 కోట్ల సమీకరణ లక్ష్యంతో లలితా జ్యువెలరీ ఐపీఓలు బుధవారం(19న)




ముగిశాయి. ఈ బాటలో నేడు(గురువారం) షేరుకి రూ. 88--93 ధరల శ్రేణితో ఆభరణ వర్తక సంస్థ శంకేష్ జ్యువెలర్స్, రూ. 342--360 ధరల శ్రేణితో టీవీ ప్రొడక్షన్ సంస్థ సన్‌షైన్ పిక్చర్స్ ఐపీవోలు ముగియనున్నాయి.

**మరో 4 కంపెనీలు...**

గజా క్యాపిటల్ బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఐపీవో బుధవారం(19న) ప్రారంభమైంది. ఇందుకు ధరల శ్రేణి షేరుకి రూ. 152--160కాగా.. తద్వారా రూ. 550 కోట్లు అందుకునే యోచనలో ఉంది. టెంపుస్స్ ఇన్‌స్ట్రుమెంట్స్(ఇండియా) ఐపీవో నేడు(20న) ప్రారంభంకానుంది. రూ. 825 కోట్ల సమీకరణ కోసం గోల్డ్ అండ్ సిల్వర్ ప్లాట్‌ఫామ్.. ఆగ్మెంట్ ఎంటర్‌ప్రైజెస్ రేపు(21న) పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ బాటలో సోమవారం(24న) లాజిస్టిక్స్ కంపెనీ స్కైవేస్ ఎయిర్ సర?వసెస్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. తద్వారా రూ. 583 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. గత వారం ఐదు కంపెనీలు ఐపీవోలు చేపట్టగా.. ఈ నెల మొదట్లో మరో మూడు కంపెనీలు నిధుల సమీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో 2026లో లిస్టింగ్ బాట పట్టిన కంపెనీల సంఖ్య 55కు చేరనుంది.

**రెండు లిస్టింగ్‌లు సూపర్ హిట్..!**

ఇటీవల పబ్లిక్ ఇష్యూ పూర్తి చేసుకొని, సెకండరీ మార్కెట్లోకి కొత్తగా అడుగుపెట్టిన రెండు కంపెనీల షేర్లు లిస్టింగ్ రోజే ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించాయి. 'షిప్‌రాకెట్ లిమిటెడ్' షేరు ఇష్యూ ధరతో పోలిస్తే 48% పెరగ్గా, 'బెహారీలాల్ ఇంజనీరింగ్' షేరు సైతం ఏకంగా 76% ప్రీమియంతో మెరిసింది. టేమాసెక్, జొమాటోల పెట్టుబడులున్న ఈ--కామర్స్ ప్లాట్‌ఫామ్ 'షిప్‌రాకెట్' షేరు తొలి రోజే దూసుకెళ్లింది. ఇష్యూ ధర (రూ.97)తో పోలిస్తే బీఎస్ఈలో 34% ప్రీమియంతో రూ.130 వద్ద ప్రారంభమైంది. మార్కెట్ అనిశ?చతుల్లోనూ ఈ షేరుకు కొనుగోళ్ల మద్దతు లభించింది. చివరికి 48% లాభంతో రూ.143 గరిష్ట స్థాయి వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,441 కోట్లకు చేరింది.

బెహారీలాల్ భళా..!

ఐరన్, స్టీల్ తయారీ సంస్థ 'బెహారీలాల్ ఇంజనీరింగ్' షేరు మెప్పించింది. ఇష్యూ ధర (రూ.285)తో పోలిస్తే బీఎస్ఈలో 61% ప్రీమియంతో రూ.458 వద్ద లిస్టయ్యింది. ఒకానొక దశలో 89% శాతం ఎగబాకి రూ.537 గరిష్టాన్ని అందుకుంది. చివరకు 76% లాభంతో రూ.503 వద్ద ముగిసింది. ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,125.91 కోట్లుగా నమోదైంది.

**లలితా జ్యువెలరీ.. భేష్**
**ఐపీవోకు 63 రెట్లు స్పందన**

రూ. 190--201 ధరల శ్రేణిలో ఐపీవోకు వచ?చన లలితా జ్యువెలరీకి ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఇష్యూ జ్యువెలరీ కంపెనీలలోనే అత్యధికంగా 63 రెట్లు సబ్?రస్కయిబ్ అయ్యింది. 6,27,61,403 షేర్లు ఆఫర్ చేయగా.. 395 కోట్ల షేర్లకుపైగా బిడ్స్ దాఖలయ్యాయి. క్విబ్ విభాగంలో 145 రెట్లు, సంపన్న వర్గాల నుంచి 74 రెట్లు, రిటైలర్ల నుంచి 12 రెట్లు చొప్పున దరఖాస్తులు లభించాయి. ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 1,700 కోట్లు సమీకరించింది. ఈ నెల 24న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో లిస్టకానుంది.

# లంకను కూల్చేసి.. 165 రన్స్ తేడాతో గెలుపు

**మొత్తం10 వికెట్లతో చెలరేగిన సుతార్**
**600వ భారత్ జయకేతనం**

గాలె: తమ టెస్టు క్రికెట్‌లో 600వ మ్యాచ్‌ను భారత్ మధుర జ్ఞాపకంగా మార్చుకుంది. శ్రీలంకతో జరిగిన ఈ చారిత్రక మ్యాచ్‌లో భారీ విజయం అందుకుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో పెద్దగా అనుభవం లేని జట్టుతో బరిలోకి దిగిన టీమిండియా అన్ని విభాగాల్లో అదరగొట్టి లంకను జయించింది. యువ స్పిన్నర్ మానవ్ సుతార్ (6/55) ఖతర్నాక్ బౌలింగ్‌తో 165 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. 372 లక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 84/4తో ఐదో రోజు, బుధవారం ఛేదన కొనసాగించిన ఆతిథ్య జట్టు 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. సోనల్ దినుషా (84), కెప్టెన్ ధనంజయ డిసిల్వా (59) మాత్రమే పోరాడారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టిన సుతార్ లంక వెన్ను విరిచాడు. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో గిల్‌సేన 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం కొట్టిన దేవదత్ పడిక్కల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు కొలంబోలో ఆదివారం మొదలవుతుంది.

**జడేజా బ్రేక్.. సుతార్ మ్యాజిక్**

తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన మానవ్ సుతార్, రెండో ఇన్నింగ్స్‌లో మరో 6 వికెట్లతో చెలరేగి ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అఫ్గానిస్థాన్‌పై అరంగేట్ర టెస్టులోనూ ఐదు వికెట్ల హాల్ సాధించిన సుతార్‌కు ఇది వరుసగా రెండో ఐదు వికెట్ల ప్రదర్శన కావడం విశేషం. ఆఖరి రోజు ఉదయం లంక కెప్టెన్ ధనంజయ, తొలి ఇన్నింగ్స్ సెంచరీ వీరుడు దినూషా అద్భుత పోరాట పటిమ చూపెట్టారు. భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ ఐదో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గిల్‌సేనకు సవాలు విసిరారు. అయితే డ్రింక్స్ బ్రేక్ తర్వాత జడేజా చురుకైన బౌలింగ్‌తో ధనంజయను ఔట్ చేసి ఈ జోడీని విడదీశాడు. జడేజా ఎక్స్‌ట్రా బౌన్స్‌తో వేసిన బంతికి లంక కెప్టెన్ షార్ట్ ఫైన్ లెగ్‌లో సుతార్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత వచ్చిన నిరోషన్ డిక్‌వెలా (10) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు.





పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లోకీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ దశలో నువంతా (20) తోడుగా దినుషా 175/6తో లంకను లంచ్‌కు తీసుకెళ్లాడు. విరామం తర్వాత ఈ ఇద్దరూ రక్షణాత్మకంగా ఆడుతూ వర్షం పడేవరకు వికెట్ కాపాడుకోవాలని చూశారు. ఓ దశలో ఆ జట్టు 199/6తో నిలిచింది. అయితే సుతార్ మళ్లీ బౌలింగ్‌కు దిగడంతో మ్యాచ్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. 76వ ఓవర్‌లో సుతార్ దినుషాతో పాటు ప్రభాత్ జయసూర్య (0), లహిరు కుమార (0)ను ఔట్ చేసి భారత్ విజయం ఖాయం చేశాడు. శతకం దిశగా సాగిన దినుషా లెగ్ స్టంప్‌పై పిచ్ అయిన బాల్‌ను వెంటాడి జురెల్‌కు క్యాచ్ ఇవ్వగా.. ప్రభాత్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లాహిరు.. కీపర్ పంత్‌కు చిక్కాడు. తన తర్వాతి ఓవర్లోనే నువంతాను బౌల్డ్ చేసిన సుతార్ మ్యాచ్ ముగించడంతో భారత ఆటగాళ్ల సంబరాలు మొదలయ్యాయి. ఆట ముగిసిన సాధించిన కొన్ని నిమిషాలకే గాలె మైదానంలో వర్షం మొదలవడంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఊపిరి పీల్చుకున్నాడు.ఎఱరశీతీఎ

188/600 : ఇప్పటిదాకా ఆడిన 600 టెస్టుల్లో భారత్‌కు ఇది 188వ విజయం. అత్యధిక టెస్టు విజయాలు సాధించిన నాలుగో జట్టుగా నిలిచింది. భారత్ తన 300, 400, 500, 600వ టెస్టుల్లో గెలవడం విశేషం.

10/131 : శ్రీలంక గడ్డపై ఒక టెస్టు మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన భారత బౌలర్‌గా సుతార్ నిలిచాడు. హర్భజన్, (2008), అశ్విన్ (2015) తర్వాత లంకలో పది వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా, కెరీర్ రెండో టెస్టులోనే 10 వికెట్ల హాల్ సాధించిన నాలుగో బౌలర్‌గానూ నిలిచాడు.

మహ్మద్ నిస్సార్ తర్వాత తన మొదటి హోమ్, అవే టెస్టుల్లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన భారత రెండో బౌలర్ సుతార్.

శ్రీలంక గడ్డపై భారత్‌కు ఇది వరుసగా ఆరో టెస్టు విజయం.

సంక్షిప్త స్కోర్లు

భారత్ తొలి ఇన్నింగ్స్: 462; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 284;
భారత్ రెండో ఇన్నింగ్స్: 193;
శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 372): 77.4 ఓవర్లలో 206 ఆలౌట్ (దినుషా 84, ధనంజయ 59, సుతార్ 6/55)

## స్పోర్ట్స్

### సింధు ముందుకు.. సేన్ ఇంటికి




న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ సంచలనం ఆయుష్ శెట్టి ప్రిక్వార్టర్స్ చేరగా.. టైటిల్ ఫేవరెట్ లక్ష్య సేన్ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో 9వ సీడ్ సింధు 21-16, 21-17తో కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌పై వరుస గేమ్స్‌లో విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో తను చైనా స్టార్, మూడో సీడ్ వాంగ్ జి యితో అమీతుమీ తేల్చుకోనుంది. తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఆడుతున్న యువ షట్లర్ ఉన్నతి హుడా 21-11, 9-21, 21-23తో 12వ సీడ్ మిచెల్ లీ (కెనడా) చేతిలో పోరాడి ఓడిపోయింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో లక్ష్యకు అమెరికా షట్లర్ గారెట్ టాన్ షాకిచ్చాడు. 67 నిమిషాల పాటు సాగిన పోరులో లక్ష్య 21-19, 19-21, 17-21తో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో గాయం కారణంగా ప్రత్యర్థులు వాకోవర్ ఇవ్వడంతో భారత స్టార్ జోడీ సాత్విక్- చిరాగ్ శెట్టి నేరుగా ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. మరోమ్యాచ్‌లో హరిహరన్-ఎంఆర్ అర్జున్ 17-21, 14-21తో కాంగ్ మిన్ హ్యూక్ -- కీ డాంగ్ జూ (కొరియా) చేతిలో ఓడగా.. మిక్స్‌డ్ లో తనీషా క్రాస్టో -- ధ్రువ్ కపిల 21-11, 21-11తో లియాంగ్ చోంగ్-వెంగ్ చీ (మకావు)పై నెగ్గి ప్రిక్వార్టర్స్ చేరింది.



# మహిళలకు స్ఫూర్తినిస్తుంది

‘అమీర్‌లోగ్’ చిత్రంలో తాను పోషించిన పాత్ర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ఉంటుందని చెప్పింది కథానాయిక వేదా జలంధర్. హైదరాబాద్ బస్తీ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ నెల 21న రానా ‘స్పిరిట్’ మీడియా ద్వారా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం చిత్ర కథానాయిక వేదా జలంధర్ పాత్రికేయులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పక్కింటి అమ్మాయి తరహా పాత్రలో కనిపిస్తానని, ముక్కసూటిగా మాట్లాడటం తన నైజమని చెప్పింది. ‘ఈ సినిమా రిలీజైన తర్వాత ప్రతీ ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుతారు. హైదరాబాద్ నేటివిటీని ప్రతిబింబించే అద్భుతమైన కథ ఇది. ప్రతీ పాత్రతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆరేళ్లయింది. ‘అమీర్‌లోగ్’ తప్పకుండా నా కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందనే నమ్మకం ఉంది’ అని వేదా జలంధర్ తెలిపింది

# మోడ్రన్ మిస్సమ్మ కథ



హర్ష నర్రా, తన్మయి, ఖుషి, సిజు ఏఆర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘మోడ్రన్ మిస్సమ్మ’. సాయిబాబా దర్శకుడు. లాస్య అండ్ మిథున క్రియేషన్స్ తెరకెక్కిస్తున్నాయి. బుధవారం ఈ సినిమాలోని ‘బెటర్ బీ ఏ మిస్సమ్మ’ అనే తొలిపాటను విడుదల చేశారు. గోపీ సుందర్ స్వరపరచిన ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. ‘కథపై నమ్మకంతో ఈ సినిమాకు ‘మోడ్రన్ మిస్సమ్మ’ అనే టైటిల్ పెట్టాం. పెళ్లి నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగే చిత్రమిది. వినోదానికి పెద్దపీట వేశాం’ అని దర్శకుడు తెలిపారు. నేటి ట్రెండ్‌కు తగిన సినిమా ఇదని నిర్మాత చిరంజీవి పమిడి పేర్కొన్నారు.కొ




# అక్కినేని త్రయం అదరగొట్టే లుక్స్..

## ‘వెరైటీ ఇండియా’ మ్యాగజైన్ కవర్‌పై నాగ్, చైతూ, అఖిల్!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం (అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్) తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ ‘వెరైటీ ఇండియా’ రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. అతి త్వరలో రాబోయే ఈ ప్రత్యేక సంచిక కోసం అక్కినేని హీరోలు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో వారు సినిమా రంగంలో తమ కుటుంబం సాధించిన అరుదైన విజయాలు, తొమ్మిది దశాబ్దాల సినీ ప్రయాణం, నాటి అనుభవాలు మరియు నేటి తరానికి సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. అత్యంత ఆకర్షణీయమైన దుస్తుల్లో, స్టైలిష్ అప్పియరెన్స్‌తో ఉన్న ఈ అక్కినేని హీరోల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వెంకటేశ్-కల్యాణ్‌రామ్ మూవీకి క్రేజీ టైటిల్.. ‘జనవరి 12 విడుదల’

అనిల్ రావిపూడి ప్రమోషన్స్ అంటే మామూలుగా ఉండవు..తన సినిమాల ప్రచారంలోనూ కొత్తదనం చూపించే ఆయన.. తాజాగా మరోసారి తనదైన స్టైల్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న సినిమాకు టైటిల్ ప్రకటించే విషయంలోనూ ఓ ఫన్నీ ఐడియాను తీసుకొచ్చారు. టైటిల్‌తో పాటు సినిమా విడుదల తేదీని కూడా ఒకేసారి రివీల్ చేసి ఆసక్తి పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ హీరోలుగా ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ బావా బామ్మర్ది పాత్రల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించింది. ‘జనవరి 12 విడుదల’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేసింది. అంతేకాదు.. ‘బావ బామ్మర్ది సౌజన్యంతో’ అనే క్యాప్షన్‌ను కూడా జత చేసింది. టైటిల్ వినగానే ఇది సినిమా విడుదల తేదీ అనుకుంటే.. అదే సినిమా పేరుగా ఉండటం విశేషం. టైటిల్ ప్రకటన కోసం రూపొందించిన వీడియోలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి.. అనిల్ రావిపూడిని సినిమా పేరేంటని అడుగుతారు. అందుకు ఆయన పదే పదే ‘జనవరి 12 విడుదల’ అని చెబుతుంటారు. తొలుత అది రిలీజ్ డేట్ అని భావించిన హీరోలు.. చివర్లో అదే సినిమా టైటిల్ అని తెలుసుకుని సరదాగా స్పందిస్తారు. టైటిల్ రివీల్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు ప్రత్యేకంగా నివాళి అర్పించారు. ఈవీవీ తెరకెక్కించిన ‘అప్పుల అప్పారావు’లోని కామెడీ సీక్వెన్స్‌ను గుర్తు చేసేలా వీడియోను రూపొందించారు. ఇలా తన కామెడీ మార్క్‌తో పాటు పాత తరం హాస్యాన్ని కలిపి టైటిల్ అనౌన్స్‌మెంట్‌ను కూడా ఓ ఎంటర్‌టైనింగ్ వీడియోగా మార్చారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967